పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న హరీశ్ రావు

కస్తూరిపల్లిలో పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ మంత్రి హరీశ్ రావు

చిన్నకోడూర్, మే 5 : మండలంలోని కస్తూరిపల్లిలోని పెద్దమ్మతల్లిని సోమవారం మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పాడి పంటలు సమృద్ధిగా పండి రైతులు ఆనందంగా ఉండే విధంగా తల్లి దయ చూపాలని మొక్కుకున్నట్లు తెలిపారు. మాజీ ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కీసర పాపయ్య, మేడికాయల వెంకటేశం, ఇట్టబోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ నాయకులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

మద్దూరు(ధూళిమిట్ట), మే 5 : మద్దూరు మోడల్ స్కూల్‌లోని ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అందె గణేశ్ సోమవారం ఒక ప్రకటనలో కోరారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, సీఈసీల్లో 40 సీట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఈనెల 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను ఈ నెల 26న నోటీస్ బోర్డులో పెట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 7 నుంచి 31వ తేదీ వరకు సర్టిఫికెట్ల వెరిపేకషన్ చేసి అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సాగు పద్ధతులపై అవగాహన

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న శాస్త్రవేత్త శ్రీదేవి

హుస్నాబాద్‌టౌన్, మే 5 : వానకాలంలో రైతులను సమాయత్తం చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం తోర్నాల ఆధ్వర్యంలో సోమవారం హుస్నాబాద్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ హాల్‌లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తోర్నాల వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త ఎస్ శ్రీదేవి రైతులకు సాగులో మెరుగైన పద్ధతులు, యూరియా వాడకాన్ని తగ్గించి పంటలు పండించడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివ య్య, ఏఈవోలు సంగీత, విజయ్, శివరామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి రైతు మృతి

చేర్యాల, మే 5 : మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన శిగుల్ల కనకయ్య (52) రైతు చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానలో మృతి చెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. శిగుల్ల కనకయ్య ఈ నెల 3న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగులు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చేర్యాల దవాఖానకు తరలించగా, వైద్యులు సూచనల మేరకు హైదరాబాద్ గాంధీ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. అప్పుల బాధతో మనస్తాపానికి గురై క్రిమిసంహారక మందు తాగడంతో కుటుంబ సభ్యులు దవాఖానలో చేర్పించారు. సోమవారం ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేటి నుంచి వాసవీ మాత జయంతోత్సవాలు

సిద్దిపేట టౌన్, మే 5 : వాసవీకన్యాకాపరమేశ్వరి అమ్మవారి జయంతోత్సవాలు రెండు రోజుల పాటు ఆలయంలో వైభవంగా నిర్వహించనున్నామని వైశ్యభవన్ కమిటీ అధ్యక్షుడు బాల్‌రాజేశం, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఇంటికీ కరపత్రాలను భక్తులందరికీ వాసవీమాత ప్రతిమ అందిస్తామన్నారు. మంగళవారం పట్టణ పురవీధులు మీదుగా బైక్ ర్యాలీ, బుధవారం 2 వేల మందితో మహిళలతో అమ్మవారి ఊరేగింపు, అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణమూర్తి, నవీన్ కుమార్, రాజేంద్రప్రసాద్, శ్రీనివాస్, రాజేశం, మంజుల, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య విద్యార్థులకు సన్మానం

సిద్దిపేట టౌన్, మే 5 : సిద్దిపేట ఆర్యవైశ్య ఐక్య వేదిక ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్‌లో 2024-25 సంవత్సరానికి పరీక్షల్లో 90 శాతం ఆపై మార్కులు సాధించిన ఆర్య వైశ్య విద్యార్థులను అభినందన సభ ఏర్పాటు చేసి సన్మానిస్తామని వేదిక ప్రతినిధులు దాస శ్రీనివాస్, రాజు, భాస్కర్, శివ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ పట్టణ పరిసర పరిధిలో ఆర్య వైశ్యులు వినియోగించుకోవాలన్నా రు. పేర్లను ఈ నెల 15 లోగా 7396782209 నంబర్‌లో సంప్రదించి రాయించాలని కోరారు.

న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడిగా సాయిబాబా

సాయిబాబాను సన్మానిస్తున్న న్యాయవాదులు

సిద్దిపేట టౌన్, మే 5 : ఉమ్మడి మెదక్ జిల్లా న్యాయవాదులు సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా, డైరెక్టర్‌గా సిద్దిపేట చెందిన ప్రముఖ న్యాయవాది సాయిబాబా సంగారెడ్డిలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాయిబాబాను స్టేట్ బార్‌కౌన్సిల్ సభ్యులు ప్రతాప్‌రెడ్డి, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నర్సింగరాజు, సిద్దిపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, కార్యదర్శి రమేశ్, న్యాయవాదులు బాలయ్య, ప్రకాశ్ అభినందనలు తెలిపి ఘనంగా సత్కరించారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమానికి తన వంతు కృషిచేస్తామన్నారు.

నిబంధనలు లేకుండా రుణాలు ఇవ్వాలి

గజ్వేల్, మే 5 : రాజీవ్ యువ వికాస పథకానికి సీబీల్ స్కోర్ విధానాన్ని ఎత్తివేయాలని డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండస్వామి అన్నారు. ఈసందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ సీబీల్‌ను చూడడంతో అసలు లబ్ధిదారులైన దళితులకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. బ్యాంకు లింకేజీ లేకుండా రుణాలు ఇవ్వాలని, సీబీల్ స్కోర్ చూడడంతో 40 శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే అవకాశాలున్నాయని ప్రభుత్వం పునరాలోచన చేసి ఎలాంటి నిబంధనలు లేకుండా రుణాలు ఇచ్చేలా చూడాలన్నారు. బ్యాంక్ అధికారులతో మాట్లాడి నేరుగా ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. అప్పుడే నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

వృద్ధురాలి అదృశ్యం..

బత్తుల లక్ష్మి (ఫైల్)

శివ్వంపేట, మే 5 : వృద్ధురాలు అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పోతులబొగుడ గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మి (58) ఏప్రిల్ 23న మండలంలోని పాంబండ గ్రామానికి బంధువుల ఇంటికి వివాహానికి వెళ్లింది. అయితే తిరిగి 26న బయలుదేరి అదృశ్యమైంది. బత్తుల లక్ష్మి అదృశ్యమవడంతో బంధువులు తెలిసిన వారి వద్ద వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. కుమారుడు బత్తుల నగేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

చిన్నశంకరంపేట,మే 5 : విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అత్తెల్లి నాగరాజు విమర్శించారు. ఇప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిగ్రీ కళాశాలలకు దాదాపుగా రూ. 800 కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాల్సిఉందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిలను వెంటనే చెల్లించాలని డి మాండ్ చేశారు.

'భూ' సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

అక్కన్నపేట : రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

అక్కన్నపేట, మే 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూ భారతి చట్టం ద్వారా క్షేత్ర స్థాయిలో భూ సమస్యలు పరిష్కారమవుతాయని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. భూ భారతిచట్టంపై అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అక్కన్నపేట మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేశారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని అక్కన్నపేట, చౌటపల్లి, ధర్మారం గ్రామాల్లో భూభారతి చట్టంపై అవగాహన కల్పిస్తూ ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మండల కేంద్రంలోని రెవెన్యూ సదస్సుకు హాజరై మాట్లాడారు. మండలంలోని 37 గ్రామాల్లో ఈ నెల 5వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందు రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి కలెక్టర్ పరిశీలించారు. ఆర్డీవో రామ్మూర్తి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

కలెక్టర్ మనుచౌదరి

మామిడి తోటలను పరిశీలించిన కలెక్టర్

అక్కన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో దెబ్బతిన్న మామిడి తోటలను పరిశీలించారు. ఉద్యానవన, వ్యవసాయశాఖ అధికారులతో మాట్లాడారు. దెబ్బతిన్న మామిడి తోటలు, నష్టపోయిన పంటలను సర్వే నిర్వహించి పంట నష్టం నివేదికలు తయారు చేయాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

కోహెడ మే 5 : మండలంలోని బస్వాపూర్‌లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మనుచౌదరి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సెంటర్‌లో గన్ని సంచులు, తేమశాతం, తాగునీటి వసతిని పరిశీలించారు. ఆయన వెంట సివిల్ సప్లై అధికారి ప్రవీణ్, సెంటర్ ఇన్‌చార్జి ఉన్నారు.

పిడుగుపాటుకు రెండు ఎడ్లు మృతి

బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న మాజీ ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి

చిన్నకోడూరు, మే 5 : పిడుగుపాటుకు రెండు ఎడ్లులు మృతి చెందిన సంఘటన సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం కిష్టాపూర్‌లో చోటు చేసుకుంది. పిడుగుపాటుకు గురై రెండు ఎడ్లు మృతి చెందడంతో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు ఆదేశాల మేరకు సోమవారం కుటుంబాన్ని మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు కీసరి పాపయ్య పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెటర్నరీ డాక్టర్ మంజుల, ఆర్ఐ మల్లికార్జున్, బీఆర్ఎస్ నాయకులు రాజారెడ్డి, మాజీ సర్పంచ్ ముత్తయ్య, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

పాడి గేదె మృతి

నంగునూరు, మే 5 : పిడుగుపాటుకు పాడి గేదె మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అక్కెనపల్లిలో చోటు చేసుకుంది. అక్కెనపల్లిలో రైతు యాదగిరికి చెందిన పాడి గేదె పిడుగు పడి మృతి చెందింది. సుమారు ఒక రూ. లక్ష వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న చిన్నకోడూరు పోలీసులు

చిన్నకోడూరు, మే 5 : చిన్నకోడూరు మండలం గంగాపూర్ రైల్వే ప్రాజెక్ట్‌కి సంబంధించి గంగాపూర్ పాయింట్ వద్ద రైల్వే పనులకు సంబంధించి వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై సోమవారం అవగాహన నిర్వహించామని ఎస్సై బాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై బాలకృష్ణ మాట్లాడుతూ స్పీడ్ డ్రైవింగ్, అక్రమ పార్కింగ్ తదితర నిబంధనలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. సిబ్బంది హెచ్‌సీ భూమయ్య, నారాయణ తదతరులు పాల్గొన్నారు.

నేడు దేవాలయ భూముల సాగుకు వేలం

జగదేవపూర్, మే 5 : మండలంలోని తీగుల్ వేణుగోపాలస్వామి ఆలయానికి చెందిన భూములను సాగు చేసుకునేందుకు మంగళవారం ఉదయం తీగుల్ గ్రామంలోని దేవాలయం వద్ద వేలం పాట నిర్వహించనున్నట్లు సోమవారం కొండపోచమ్మ దేవాలయ కార్యనిర్వహణ అధికారి రవి కుమార్ తెలిపారు. వేలం పాటలో పాల్గొనే రైతులు ముందుగానే రూ.5 వేలు దరావత్తు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ కార్యవర్గం ఎన్నిక

గజ్వేల్, మే 5 : గజ్వేల్ ఏరియా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని రెండో సారి జిల్లా అధ్యక్షుడు తోడుపునూరి రాజు ఆధ్వర్యంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన గజ్వేల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పేర్ల దేవదాసు, ఉపాధ్యక్షుడిగా బిక్కుమల్ల సంతోశ్, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, కోశాధికారిగా రాజగౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వేముల వెంకటేశ్వర్‌రావుతో పాటు మరికొంత మందిని సభ్యులుగా ఎన్నుకున్నట్లు అధ్యక్షుడు దేవదాసు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులను నిర్వాహకులు సన్మానించి అభినందించారు.

ప్రతి రైతుకు ఫార్మర్ ఐడీ కార్డు

చిన్నకోడూరు రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయాధికారి జయంత్ కుమార్

చిన్నకోడూరు, మే 5 : ఆధార్‌తో దేశంలోని ప్రతి పౌరుడికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 14 నెంబర్లతో విశిష్ట సంఖ్య (యూనికోడ్)ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందని మండల వ్యవసాయ అధికారి జయంత్ కుమార్ తెలిపారు. చిన్నకోడూరు రైతు వేదికలో ఫార్మర్ రిజిస్ట్రీపై సోమవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ మండల వ్యవసాయ రంగా న్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలనే సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రాజెక్టును చేపట్టిందన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరాలతో ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేస్తామన్నారు. కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని రైతులకు ఫార్మర్ ఐడీ కేటాయించనున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చైస్తున్నట్లు తెలిపారు. పీఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంబంధించిన పథకాలు అయిన రైతు భరో సా, రుణమాఫీ తదితర ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదన్నారు. రైతు విశిష్ట సంఖ్యను (ఫార్మర్ ఐడీ) పొందుటకు మీ ఆధార్, భూ యజమాన్య పాసు పుస్తకము ఆధార్‌కు లింక్ చేయబడిన మొబైల్ నెంబర్ తీసుకొని సమీపంలోని వ్యవసాయ అధికా రి ని సంప్రదించి ఫార్మర్ ఐడీకి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

సాగునీటి సమస్యను పరిష్కరించాలి

ఎస్ఈ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న పెద్దగుండవెల్లి రైతులు

దుబ్బాక, మే 5 : సాగునీటి లభ్యత లేక భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో పంట సాగు కష్టంగా మారిందని, పెండింగ్‌లో ఉన్నా పైపులైన్ పనులను వెంటనే చేపట్టి సమస్య పరిష్కరించాలని దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి రైతులు నీటిపారుదల శాఖ ఎస్ఈ రవీందర్‌రెడ్డికి విన్నవించారు. సోమవారం దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి రైతులు సాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ నీటిపారుదల శాఖ ఎస్ఈ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువజన నాయకుడు చేపూరి శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ మల్లన్నసాగర్ నుంచి పెద్దగుండవెల్లికి పైపులైన్ ద్వారా చెరువు, కుంటలు నింపేందుకు చేపట్టిన పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో సమస్య నెలకొందన్నారు. ఈ విషయంపై నెల రోజుల కిందట ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పైపులైన్ పనులను పరిశీలించి, సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలిచ్చారని గుర్తు చేశారు.

గాలివాన బీభత్సం.. రైతులు ఆగమాగం

చేర్యాల : ఆకునూరులో మామిడికాయలు ఏరుకుంటున్న రైతులు

మామిడి తోటలను పరిశీలిస్తున్న హార్టికల్చర్ అధికారి సువర్ణ

- నెలరాలిన మామిడి కాయలు
- కొనుగోలు కేంద్రాల్లో రైతుల అవస్థలు

చేర్యాల, మే 5 : అకాల వర్షాలు, బలమైన గాలులతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, ధూళిమిట్ట మండలాల్లో ఆదివారం కురిసిన వర్షం, వీచిన బలమైన గాలులతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకునేందుకు తీసుకువచ్చిన వడ్లు తడిసిముద్దయ్యాయి. మామిడి తోటలున్న రైతుల ఆశలు నెలరాలిపోయాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఏకదాటిగా 45 నిమిషాల పాటు బలమైన గాలితో భారీగా వర్షం కురవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని తిరిగి అరబెట్టుకునేందుకు తీవ్ర ఆవస్థలు ఎదుర్కొన్నారు. భారీగా కురిసిన వర్షం, బలమైన గాలులతో మామిడితోటలున్న రైతులకు తీవ్ర నష్టం మిగిల్చింది. బలమైన గాలుల వల్ల మామిడి చెట్టు పై నుంచి కాయలు రాలి నెలపాలుకావడంతో వాటికి దెబ్బలు తాకి దేనికి పనికిరాకుండా పోయాయని పలువురు మామిడి రైతులు తెలిపారు. చేర్యాల నుంచి గుర్జకుంట మీదుగా దొమ్మాట రోడ్డుపై చెట్లు విరిగిపడడంతో గ్రామ బీఆర్ఎస్ నాయకుడు ముచ్చింతల సిద్దారెడ్డి పలువురు నాయకుల సాయంతో జేసీబీ తీసుకువచ్చి రోడ్డును క్లియర్ చేశారు. చేర్యాల, దానంపల్లి రహదారిలో సైతం చెట్టు విరిగిపడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

రాలిన పండ్ల తోటల పరిశీలన

కోహెడ, మే 5 : ఈదురుగాలులతో కురిసిన వర్షానికి నేల రాలిన మామిడి, బత్తయి నిమ్మతోటలను సోమవారం జిల్లా హార్టికల్చర్ అధికారి సువర్ణ పరిశీలించారు. మండలంలో 447మంది రైతులు 1274 ఎకరాల మామిడి కొంత భాగం వరి, మొక్కజొన్న , నిమ్మతోటలకు నష్ట జరిగినట్లుగా ప్రాథమికంగా తెలుస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలో నష్టపోయిన రైతు వారీగా నివేదిక సిద్ధం చేస్తామన్నారు. మండల హార్టికల్చర్ అధికారి బాలాజీ, ఏవో సతీశ్, ఏఈవో మహిపాల్, ఆర్ఐ ఎల్లయ్య, నాయకులు బోయిని జయరాజ్, బందెల బాలకిషన్, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

అన్నదాతలను ఆదుకుంటాం..

మిరుదొడ్డి, మే 5 : వడగండ్ల వర్షం కారణంగా పంటలు దెబ్బతిని నష్ట పోయిన అన్నదాతలను అన్ని రకాలుగా ఆదుకుంటామని సిద్దిపేట ఆర్డీవో సదానందం అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మిరుదొడ్డితో పాటు ఆయా గ్రామాల్లో వరి, కూరగాయాల తోటలను ఏవో మల్లేశంతో కలిసి పరిశీలన చేశారు. కూడవెల్లి పరివాహక ప్రాంతంలో 574 మంది రైతులు 1600 ఎకరాలో వరి పంటలను సాగు చేయండతో వడగండ్ల వర్షంతో దెబ్బతిన్నాయని తెలిపారు. ఆర్డీవో వెంట మిరుదొడ్డి తహసీల్దార్ ఉదయశ్రీ, ఏఈవోలు, పంటలు నష్టపోయిన రైతులు తదితరులు ఉన్నారు.

కూలిన ధ్వజ స్తంభం

సిద్దిపేట అర్బన్, మే 5 : మండల పరిధిలోని నాంచార్‌పల్లి గ్రామ శివారులో ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం ముందు ఉన్న ధ్వజస్తంభం గాలి దూమారానికి కింద పడి పోయింది. ఒక్కసారిగా పెద్ద ఎత్తున గాలి దూమారం రావడంతో ధ్వజస్తంభం కింద పడిందని గ్రామస్తులు తెలిపారు.

మిరుదొడ్డిలో వర్షానికి దెబ్బ తిన్న వరి పంటను పరిశీలిస్తున్న ఆర్డీవో సదానందం

విధుల పట్ల నిర్లక్ష్యం వహించొద్దు

దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

అల్వాలలో వడగండ్ల వానకు నష్టం జరిగిన వరి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, నేతలు

మిరుదొడ్డి, మే 5 : భూభారతి, ప్రజావాణి కార్యక్రమాల పేరిట జిల్లా అధికార యంత్రాగం కాలయాపన చేస్తుందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మిరుదొడ్డితో పాటు అల్వాల గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యతో కలిసి వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. అధికార యంత్రాంగం విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిండం సరికాదన్నారు. ప్రజా సంక్షేమానికి అధికారులు రోజూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. వడగండ్ల వానకు పంటలు నష్ట పోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆర్థికంగా ఆదుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజులు, బీఆర్ఎస్ నాయకులు లింగం, అహ్మద్, నితిన్, ఆయా గ్రామాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

నివాళి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, మే 5 : ఉస్మానియా విశ్వవిద్యాలయం ఫిజిక్స్ విభాగానికి చెందిన రిటైర్డ్ ప్రొఫెసర్, అనురాగ్ యూనివర్సిటీ అభివృద్ధికి కీలకంగా సేవలందించిన ఎమ్మెల్యే పల్లా గురువర్యులు కే.రామారెడ్డి అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. సోమవారం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఘట్కేసర్‌లోని సంస్కృతి టౌన్‌షిప్‌లో ఆయన పార్థివదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో చదువుకున్న సమయంలో రామారెడ్డి ఓ ఆదర్శవంతమైన గురువుగా నిలిచారన్నారు. ఆయన అనురాగ్ విద్యా సంస్థల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని పల్లా పేర్కొన్నారు.

పరామర్శ

చేర్యాల, మే 5 : మండలంలోని వేచరేణి శివారు ఎల్లదాసునగర్‌కు చెందిన దళిత యువకుడిపై హిందు సంఘాలు చేసిన దాడిలో గాయపడిన ఆజయ్‌ను సోమవారం సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పరామర్శించి, నూతన వస్త్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ దళిత యువకుడిపై దాడి చేయడం సరికాదని మరోసారి దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎల్లదాసునగర్ నుంచి చేర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

రైతు గుర్తింపు కార్డు నమోదు ప్రక్రియ ప్రారంభం

మద్దూరు(ధూళిమిట్ట), మే 5 : కేంద్ర ప్రభుత్వం జారీచేయనున్న రైతు గుర్తింపు కార్డు నమోదు ప్రక్రియను మద్దూరు రైతు వేదికలో మద్దూరు మండల వ్యవసాయ శాఖ అధికారి బూరెల రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధార్ తరహాలో రైతులకు 11 అంకెల విశిష్ట గుర్తింపు కార్డులు కేటాయించేందుకు ప్రభుత్వం రైతు గుర్తింపు కార్డు నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు రాజు, కల్పన, అనూష తదితరులు పాల్గొన్నారు.

నేషనల్ హ్యాండ్‌బాల్ టోర్నీకి మద్దూరు యువకుడు

బేజాడి కార్తీక్ గౌతమ్‌రెడ్డి

మద్దూరు(ధూళిమిట్ట), మే 5 : సౌత్ జోన్ నేషనల్ హ్యాండ్‌బాల్ టోర్నీకి మద్దూరు మండల కేంద్రానికి చెందిన బేజాడి కార్తీక్ గౌతమ్‌రెడ్డి